PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

విజయవాడ,హైదరాబాద్  సంపుటి 01  సంచిక 63  ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు  ఆదివారం  07జూన్ 2026  వెల -3  పేజీలు -8

## గ్యాస్ సిలిండర్ ధర రూ. 29 పెంపు.. మూడు నెలల్లో రెండోసారి వాత!

పెరిగిన ధర నేటి నుంచే అమల్లోకి

తాజా పెంపుతో ఢిల్లీలో రూ. 942కు చేరిన ధర

అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరగడమే కారణం

మార్చిలో సిలిండర్‌పై రూ. 60 పెంపు

దేశంలోని మధ్యతరగతి, సామాన్య కుటుంబాలపై మరోసారి ధరల భారం పడింది. గృహ వినియోగానికి ఉపయోగించే 14.2 కిలోల ఎల్పీజీ (LPG) వంటగ్యాస్ సిలిండర్ ధరను ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు (IOC, HPCL, BPCL) రూ. 29 పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. ఈ పెంచిన ధరలు ఆదివారం (జూన్ 7) నుంచే దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. స్థానిక పన్నులు, రవాణా ఖర్చుల ఆధారంగా వివిధ నగరాల్లో ఈ ధరల్లో స్వల్ప మార్పులు ఉండవచ్చు. తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో సిలిండర్ ధర రూ. 913 నుంచి రూ. 942కి పెరిగింది. గత మూడు నెలల వ్యవధిలో వంటగ్యాస్ ధరలు పెరగడం ఇది రెండోసారి.

## గోదావరి మోడల్ పుష్కర పంచాయతీ ప్రణాళికపై

# ఉపముఖ్యమంత్రి సమీక్ష

గోదావరి జిల్లాల అధికారులతో వర్చువల్‌గా పవన్ సమావేశం - ఘాట్లల్లో జరుగుతున్న ప్రగతి పనులపై పవన్ ఆరా

- ఈనెల 18తర్వాత మునికూడలికి వస్తానని తెలిపిన పవన్ కల్యాణ్

మంగళగిరి

గోదావరి పుష్కరాల సందర్భంగా మోడల్ పుష్కర పంచాయతీ ప్రణాళికపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయం




## జనసేన తరపున రాజ్యసభ బరిలోకి లింగమనేని రమేష్.. నామినేషన్ దాఖలు

జనసేన తరపున తొలి రాజ్యసభ సభ్యుడిగా పెద్దల సభలోకి అడుగుపెట్టనున్న లింగమనేని

అసెంబ్లీలో నేడు నామినేషన్ వేసిన లింగమనేని

లింగమనేని సభ్యత్వాన్ని సమర్థిస్తూ సంతకాలు చేసిన కూటమి ఎమ్మెల్యేలు



## రాష్ట్రాన్ని తాకిన నైరుతి రుతుపవనాలు

- రాయలసీమ జిల్లాల్లోకి ప్రవేశం

రాయలసీమలోకి నైరుతి పవనాలు

- 4 రోజుల్లో ఏపీలో సగానికిపైగా భూభాగాన్ని తాకనున్నాయని వెల్లడించిన ఐఎండీ

- అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని ఐఎండీ హెచ్చరిక



అమరావతి

## 'దేవాన్ష్ ఘాట్'పై మంత్రి లోకేశ్ సీరియస్.. కీలక ఆదేశాలు

గోదావరి పుష్కర ఘాట్‌కు దేవాన్ష్ పేరు పెట్టడంపై వివాదం

సోషల్ మీడియాలో విమర్శలు రావడంతో స్పందించిన మంత్రి లోకేశ్

ఇది చాలా హాస్యాస్పదం అని, వెంటనే పేరు తొలగించాలని ఆదేశం

విషయాన్ని తన దృష్టికి తెచ్చిన నెటిజన్లకు లోకేశ్ ధన్యవాదాలు




సీతానగరం

## మాస్కోలో వ్యాధి నిర్ధారణ చేసే ఏటీఎం... నారా లోకేష్ ఆశ్చర్యం

మాస్కోలోని స్టేర్ సిటీని సందర్శించిన మంత్రి నారా లోకేష్

వ్యాధి నిర్ధారణ చేసే స్టేర్ బ్యాంక్ ఏటీఎంను పరిశీలన

ఏఐ, క్వాంటం టెక్నాలజీపై ప్రజెంటేషన్ ఇచ్చిన ప్రతినిధులు

డిజిటల్ హెల్త్‌కేర్, సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్‌పై ఆరా

రష్యా

రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రష్యా రాజధాని మాస్కోలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన అక్కడి ప్రతిష్టాత్మక స్బేర్ సిటీని సందర్శించి, ఆధునిక సాంకేతికతను పరిశీలించారు. టెక్నాలజీ రంగంలో వస్తున్న



# సర్వేలు చేయిస్తున్నాం

- తప్పులు చేసిన వారిని వదిలించుకుంటాం : సీఎం చంద్రబాబు

గొడ్డలి పార్టీ ఆగడాలు శృతి మించితే వదిలిపెట్టం

- పార్టీకి ఓటమి లేదు, రాదు అనే స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నాం

- ఎన్టీఆర్ భవన్‌లో శిక్షణ పొందుతున్న క్లస్టర్ ఇన్‌ఛార్జులతో సీఎం సమావేశం

మంగళగిరి

రాష్ట్రం, పార్టీ శ్రేయస్సు కోసం తప్పులు చేసిన వాళ్లని, తేడాగా ఉన్నవాళ్లని వదిలించుకుంటానని ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయకులకు తేల్చిచెప్పారు. యుద్ధాన్ని గెలిపించే బాధ్యత తనదని, తనతో పాటు అలుపెరగకుండా పోరాడే బాధ్యత మీదేనంటూ శ్రేణులకు హితబోధచేశారు. ఇకపై పార్టీకి ఓటమి లేదు, రాదనే స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రజలతో మంచిగా ఉంటూ, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, సంక్షేమం-అభివృద్ధి చేస్తూ, ప్రజలకు స్వేచ్ఛను ఇవ్వటంతో పాటు ఆత్మ విమర్శ చేసుకుంటున్నాం కాబట్టే ఓటమి రాదని ధీమా వ్యక్తం చేశారు. సర్వేలు చేయిస్తున్నాం, తప్పులు చేసిన వాళ్లను వదిలించుకుంటానని చంద్రబాబు తేల్చిచెప్పారు.



టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శిక్షణ పొందుతున్న క్లస్టర్ ఇంచార్జ్‌లతో కాఫీ కబుర్లు

## ఎట్టకేలకు లొంగిపోయిన మాజీ సీఐ చిన్న మల్లయ్య

వినుకొండ పోలీసుల ఎదుట లొంగిపోయిన మాజీ సీఐ మల్లయ్య

లైంగిక దాడి కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అధికారి

సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ

కొన్ని రోజుల క్రితమే సర్వీసు నుంచి శాశ్వత తొలగింపు

వినుకొండ

లైంగిక దాడి ఆరోపణలతో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న వినుకొండ మాజీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) చిన్న మల్లయ్య ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయారు. పరారీలో ఉన్న ఆయన శుక్రవారం రాత్రి వినుకొండ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఈ కేసు నమోదైన నాటి నుంచి ఆయన పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న విషయం విదితమే.



వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ, తనపై సీఐ చిన్న మల్లయ్య లైంగిక దాడికి

# గోదావరి మోడల్ పుష్కర పంచాయతీ ప్రణాళికపై ఉపముఖ్యమంత్రి సమీక్ష

నుంచి జరిగిన సమీక్షలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఇతర అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు. మునికూడలిని గోదావరి మోడల్ పుష్కర పంచాయతీగా అభివృద్ధి చేయాలని ఇటీవల పవన్ ఆదేశించారు. ఈ క్రమంలో అక్కడ జరుగుతున్న ప్రగతి పనులపై ఆరా తీశారు. ఘాట్లకు వెళ్లేందుకు రహదారులు, భక్తులకు కల్పించే సౌకర్యాలు, పారిశుధ్య నిర్వహణపై అధికారులు వివరించారు. ఈనెల 18 తర్వాత తాను స్వయంగా మునికూడలికి వస్తానని పవన్ అన్నారు. మునికూడలిని నమూనాగా తీసుకోవాలని మిగతా చోట్ల పుష్కరఘాట్ల అభివృద్ధి చేయాలని సూచించారు. పది, పదిహేను రోజుల్లో ఎలాంటి అభివృద్ధి జరుగుతుందో చెప్పాలని అధికారులను అడిగారు. కారు పార్కింగ్ తదితర అంశాల గురించి చర్చించారు.

మన్యం జిల్లా పెదపెంకిలో అభివృద్ధి పనులు: పార్వతీపురం మన్యం జిల్లా పెదపెంకి గ్రామంలో అభివృద్ధి పనులపై కూడా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. పెదపెంకి గ్రామంలో వందకు పైగా ఫైలేరియా కేసులు నమోదవటం, తరచూ ప్రజలు ప్రమాదకర జ్వరాల భారిన పడుతుండటంతో పవన్ అక్కడి సమస్యలపై దృష్టి పెట్టారు. గ్రామంలో పారిశుద్ధ్యం సరిగా లేకపోవటమే అన్ని సమస్యలకు మూలమని అధికారులు గుర్తించారు. గ్రామంలో మురుగునీరు వెళ్లే మార్గాలు సరిగా లేకపోవటంతోపాటు, కొన్నిచోట్ల కాలువలు ఆక్రమణలకు గురయ్యాయి. అక్కడి ప్రజలతో మాట్లాడి ఆక్రమణలు తొలగించి గ్రామంలో మ్యాజిక్ డ్రెయిన్లు నిర్మిస్తున్నట్లు అధికారులు పవన్‌కు వివరించారు.

గ్రామస్థుల నుంచి మొదట్లో ప్రతిఘటన ఎదురైనా వారిని ఎలాగోలా ఒప్పించి ఆక్రమణలు తొలగించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సామాజిక సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి పనులు ముందుకు తీసుకెళ్లిన జిల్లా పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఈ నెల 24న పెదపెంకి గ్రామానికి వచ్చి మ్యాజిక్ డ్రెయిన్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తానని తెలిపారు.

# రాష్ట్రాన్ని తాకిన నైరుతి రుతుపవనాలు

రాష్ట్రాన్ని తొలకరి చినుకులు పలకరించాయి. నైరుతి రుతుపవనాలు రాయలసీమ జిల్లాలను తాకాయి. అనంతపురం, సత్యసాయి, చిత్తూరు జిల్లాలను రుతుపవనాలు తాకినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 10వ తేదీకల్లా రాష్ట్రంలోని సగానికిపైగా భూభాగంలోకి నైరుతి రుతుపవనాలు విస్తరిస్తాయని వెల్లడించింది. తెలంగాణలోనూ నైరుతి రుతుపవనాలు విస్తరించే అవకాశం ఉందని ఐఎండీ వివరించింది.

మరో 4 రోజుల్లో సగానికిపైగా : భానుడి భగభగలతో అల్లాడిపోతున్న రాష్ట్ర ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. ఏపీలోని రాయలసీమ జిల్లాలను నైరుతి రుతుపవనాలు తాకాయని వెల్లడించింది. మరో 4 రోజుల్లో రాష్ట్రంలో సగానికిపైగా భూభాగాన్ని తాకనున్నాయని ఐఎండీ పేర్కొంది. నేడు కాకినాడలో భారీ వర్షం కురిసింది. డ్రైనేజీలు, కాల్వలు పొంగాయి. భారీ వర్షంతో రోడ్లు, లోతట్టు ప్రాంతాలు జలమయంగా అయ్యాయి. కాల్వలు పొంగడంతో వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు.

ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం : మరోవైపు నైరుతి రుతుపవనాల రాకతో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ వ్యాప్తంగా పలుచోట్ల వర్షం కురిసింది. ఫలితంగా ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. జూబ్లీహిల్స్, ఫిలింనగర్, బోరబండ, యూసఫ్‌గూడ, ఎస్ఆర్‌నగర్, సనత్‌నగర్, రాయదుర్గం, మాదాపూర్, గచ్చిబౌలి, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్ నగర్ ప్రాంతాల్లో వర్షం కురుసింది. హైదర్‌గూడ, ఉప్పరపల్లి పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. ఈ వాన జల్లులతో నగరవాసులకు ఉపశమనం లభించినట్లైంది. ఇంకోవైపు రంగారెడ్డి జిల్లా కోహెడ, పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.

అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దు: ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ముఖ్యంగా కోస్తా ప్రాంతాలు సహా మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించింది. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, స్థానిక అధికారుల సూచనలు పాటించాలని సూచించింది.

కేరళలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన నేపథ్యంలో దేశంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే రెండు నుంచి మూడు రోజుల్లో దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. జూన్ 6 నుంచి 12వ తేదీల వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# 'దేవాన్ష్ ఘాట్'పై మంత్రి లోకేశ్ సీరియస్.. కీలక ఆదేశాలు

ఏపీలో 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల కోసం ఏర్పాటు చేస్తున్న ఓ ఘాట్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనవడు నారా దేవాన్ష్ పేరు పెట్టడం తీవ్ర వివాదానికి దారితీసింది. ఈ విషయంపై ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ఇది చాలా హాస్యాస్పదమని వ్యాఖ్యానిస్తూ, ఆ పేరును వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఇలాంటివి తగవని ఆయన స్పష్టం చేశారు.

అసలేం జరిగింది?

తూర్పుగోదావరి జిల్లా, సీతానగరం మండలం మునికూడలిలో గోదావరి పుష్కరాల కోసం ఘాట్‌ను సిద్ధం చేస్తున్నారు. ఈ ఘాట్‌కు 'దేవాన్ష్ ఘాట్' అని పేరు పెట్టారు. ఇటీవల జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఈ ఘాట్‌ను పరిశీలించి, దీనిని 'మోడల్ గ్రామీణ పుష్కర ఘాట్'గా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ ఘాట్ వద్ద దేవాన్ష్ పేరుతో ఉన్న బోర్డు ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ప్రభుత్వ కార్యక్రమానికి సీఎం కుటుంబ సభ్యుడి పేరు పెట్టడంపై నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

ఈ వివాదం మంత్రి నారా లోకేశ్ దృష్టికి వెళ్లడంతో ఆయన తక్షణమే స్పందించారు. ఏ ఘాట్‌కు కూడా దేవాన్ష్ పేరు పెట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకొచ్చిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వంలో జవాబుదారీతనం, పారదర్శకత ముఖ్యమని చెప్పకనే చెప్పారు.

ఘాట్ అభివృద్ధి పనులు

ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం మునికూడలిలోని ఈ ఘాట్‌ను ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రస్తుతం 49 మీటర్లుగా ఉన్న ఘాట్‌ను 84 మీటర్లకు విస్తరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జూన్ 24న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటన నాటికి పనులు పూర్తి చేయాలని సూచించారు. భక్తుల కోసం తాగునీరు, దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని కూడా స్పష్టం చేశారు. అయితే, కలెక్టర్ పరిశీలన తర్వాత ఈ పేరు వివాదం బయటకు రావడం, దానిపై మంత్రి లోకేశ్ తక్షణమే స్పందించి ముగింపు పలకడం గమనార్హం.

# ఎట్టకేలకు లొంగిపోయిన మాజీ సీఐ చిన్న మల్లయ్య

పాల్పడ్డారంటూ 2024 ఏప్రిల్ 29న ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా వినుకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఆరోపణలతో అప్పటికే వీఆర్‌లో ఉన్న మల్లయ్యను, ఈ కేసు నేపథ్యంలో ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

అరెస్టు నుంచి తప్పించుకునేందుకు ఆయన హైకోర్టు, సుప్రీంకోర్టులలో ముందస్తు బెయిల్ కోసం ఆశ్రయించారు. అయితే, ఆయన పిటిషన్లను ఉభయ కోర్టులు తిరస్కరించాయి. బుధవారం సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ కొట్టివేతకు గురైన వెంటనే, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఆయనను సర్వీసు నుంచి శాశ్వతంగా తొలగిస్తూ (డిస్మిస్) ఉత్తర్వులు జారీ చేశారు.

కాగా, గురువారం మారువేషంలో వినుకొండ కోర్టు ప్రాంగణానికి వచ్చిన మల్లయ్య, న్యాయమూర్తి సెలవులో ఉన్నారని తెలుసుకొని వెనుదిరిగినట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అప్రమత్తమైనప్పటికీ ఆయన వారి కళ్లుగప్పి తప్పించుకున్నారు. చివరకు న్యాయపరమైన అన్ని దారులు మూసుకుపోవడంతో ఆయన పోలీసులకు లొంగిపోయారు. మల్లయ్య లొంగుబాటుతో పోలీసులు తదుపరి చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. ఈ ఉదంతం పల్నాడు జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టించింది.

# మాస్కోలో వ్యాధి నిర్ధారణ చేసే ఏటీఎం... నారా లోకేష్ ఆశ్చర్యం

విప్లవాత్మక మార్పులు, వాటి వినియోగంపై ఆయన ప్రత్యేకంగా ఆసక్తి కనబరిచారు.

ఈ సందర్భంగా, స్బేర్ బ్యాంక్‌కు చెందిన ఒక ప్రత్యేక ఏటీఎం మంత్రి లోకేష్ దృష్టిని ఆకర్షించింది. సాధారణ బ్యాంకింగ్ సేవలతో పాటు వ్యాధి నిర్ధారణ చేసే సామర్థ్యం ఉన్న ఈ ఏటీఎం పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. అక్కడి ఆవిష్కరణలను చూసి ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

అనంతరం, స్బేర్ సిటీ ప్రతినిధులు తమ సంస్థలో జరుగుతున్న పరిశోధనలు, అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆర్ & డీ, క్వాంటం టెక్నాలజీ సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత సేవలు, డిజిటల్ హెల్త్‌కేర్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఎడ్యుకేషన్ వంటి అంశాలపై తమకున్న పరిష్కారాలను వారు లోకేష్‌కు తెలిపారు.

# సర్వేలు చేయిస్తున్నాం - తప్పులు చేసిన వారిని వదిలించుకుంటాం : సీఎం చంద్రబాబు

సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. కార్యకర్తలను నాయకులుగా మలిచేందుకే శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు మంచి చేయాలి, నాయకులుగా ఎదగాలనే సంకల్పం తీసుకోవాలని సూచించారు. డీఎస్సీ నిర్వహణపై చేస్తున్న దుష్ప్రచారానికి గట్టిగా ఇచ్చిన కౌంటర్లతో గొడ్డలి పార్టీ కంగుతిందని చంద్రబాబు తెలిపారు.

కార్యకర్తలందరూ సీక్రెట్ పుస్తకాన్ని చదవాలి : కార్యకర్తలందరూ సీక్రెట్ అనే పుస్తకాన్ని చదవాలని చంద్రబాబు సూచించారు. సంకల్పం తీసుకుని పని చేస్తే ఆ సంకల్పం నెరవేరడానికి కావాల్సిన ఎకో సిస్టం ఆటోమేటిగ్గా ఏర్పడుతుందని తెలిపారు. మంచి ఆలోచనలు చేసే వాళ్ల చుట్టూ మంచి వాళ్లే తోడవుతారు, చెడు ఆలోచనలు చేసే వాళ్ల చుట్టూ గొడ్డలి బ్యాచ్ జమ అవుతుందని అన్నారు. పార్టీ పదవులు మొదలుకుని టికెట్ల కేటాయింపుల వరకు నిరంతరం సర్వేలు చేస్తున్నామన్నారు. ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు.

ప్రతి బూత్ లోనూ గతానికి మించి ఓట్లు రావాలి : ఓడిన స్థానంలోనే గెలిచిన లోకేశ్ మంగళగిరిలో చక్కగా పని చేస్తూ నియోజకవర్గాన్ని టీడీపీకి కంచుకోటగా మార్చారని చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్రంలోని ప్రతి బూత్ లోనూ గతానికి మించి ఓట్లు రావాలని సూచించారు. మద్యపానం నిషేధం చేస్తామని హామీ ఇచ్చి గొడ్డలి పార్టీ చేతులెత్తేసింది, సీపీఎస్ వారం రోజుల్లో రద్దు చేస్తామని పక్కన పెట్టేసిందని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ అమలు చేస్తామని గొడ్డలి పార్టీ మాట తప్పిందని గుర్తుచేశారు. ఇంతటితో ఆగకుండా వ్యవస్థలను విధ్వంసం చేసిందని మండిపడ్డారు. వాళ్లు చెప్పినవి చేయకపోగా మనం నిర్వహించిన డీఎస్సీ–2025పై బురద జల్లారని సీఎం ఆరోపించారు.

గొడ్డలి పార్టీ ఆగడాలు శృతి మించితే : వివేకా హత్యపై ఎలా దుష్ప్రచారం చేసి లబ్ది పొందారో, డీఎస్సీ విషయంలోనూ దుష్ప్రచారంతో లబ్దిపొందాలనుకున్నారన్న ఆయన, దుష్ప్రచారం చేయడం, ఫేక్ రాజకీయాలు చేయడం గొడ్డలి పార్టీ విధానం, సిద్ధాంతమని దుయ్యబట్టారు. అధికారంలో ఉన్నాం సహనం, ఓపిక అవసరమన్న చంద్రబాబు, కానీ గొడ్డలి పార్టీ ఆగడాలు శృతి మించితే వదిలి పెట్టమని హెచ్చరించారు.

# జనసేన తరపున రాజ్యసభ బరిలోకి లింగమనేని రమేష్.. నామినేషన్ దాఖలు

అమరావతి

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజ్యసభ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థిగా లింగమనేని రమేష్ అసెంబ్లీలో తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. జనసేన పార్టీ తరఫున రాజ్యసభ రేసులోకి ఒక అభ్యర్థి అధికారికంగా ఎంట్రీ ఇవ్వనుండటం ఇదే తొలిసారి కావడం విశేషం.

ఈ నామినేషన్ ప్రక్రియ అధికార ఎన్డీఏ కూటమిలోని మూడు భాగస్వామ్య పార్టీల మధ్య ఉన్న బలమైన ఐక్యతను స్పష్టం చేసింది. లింగమనేని రమేష్ నామినేషన్‌ను సమర్థిస్తూ ఆరుగురు జనసేన ఎమ్మెల్యేలు, ముగ్గురు టీడీపీ ఎమ్మెల్యేలు, ఒక బీజేపీ ఎమ్మెల్యే సంతకాలు చేశారు.

నామినేషన్ దాఖలు చేసే సమయంలో కూటమికి చెందిన ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతుగా పెద్ద సంఖ్యలో అసెంబ్లీకి తరలివచ్చారు. వీరిలో నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, బొలిశెట్టి శ్రీనివాస్ నాయక్, వంశీకృష్ణ శ్రీనివాస్, పులపర్తి రామాంజనేయులు, దేవా వరప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, నక్కా ఆనంద్ బాబు, బీజేపీ ప్రతినిధి ఎన్. ఈశ్వర్ రావు తదితరులు ఉన్నారు. మరోవైపు, మిగిలిన మూడు రాజ్యసభ స్థానాలకు టీడీపీ అభ్యర్థులు నామినేషన్ వేయనున్నారు. టీడీపీ అభ్యర్థుల పేర్లు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది.

సినిమా

## ఆఫ్ఘన్‌తో టెస్ట్: సెంచరీలతో కదం తొక్కిన గిల్, రాహుల్..

# తొలి రోజు భారత్ ఆధిపత్యం

భారత్-ఆఫ్ఘనిస్థాన్ ఏకైక టెస్టు
టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా
మొదటి రోజు ఆట చివరికి టీమిండియా తొలి ఇన్నింగ్స్ స్కోరు 368/3
కేఎల్ రాహుల్ 100 అవుట్... సెంచరీ చేసి క్రీజులో ఉన్న గిల్
అర్ధసెంచరీతో ఆకట్టుకున్న పంత్
వికెట్ల కోసం చెమటోడ్చిన ఆఫ్ఘన్ బౌలర్లు



ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా తొలి రోజు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (103 నాటౌట్), సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ (100) అద్భుతమైన సెంచరీలతో కదం తొక్కగా, యువ ఆటగాడు సాయి సుదర్శన్ (81), రిషభ్ పంత్ (50 నాటౌట్) అర్ధశతకాలతో రాణించారు. దీంతో, శనివారం తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్ లో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 368 పరుగుల భారీ స్కోరుతో పటిష్ఠ స్థితిలో నిలిచింది.

మొహాలీలోని మహారాజా యాదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మరో ఆలోచన లేకుండా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. సుదీర్ఘమైన టీ20 సీజన్ తర్వాత టెస్ట్ క్రికెట్‌కు భారత బ్యాటర్లు ఎలా అలవాటు పడతారన్న ప్రశ్నకు వారు తమ బ్యాట్లతోనే సమాధానమిచ్చారు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (24) తక్కువ స్కోరుకే వెనుదిరిగినా, తర్వాత వచ్చిన బ్యాటర్లు ఆఫ్ఘన్ బౌలర్లకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు.

రెండో వికెట్‌కు క్రీజులో నిలిచిన కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వీరిద్దరూ ఆఫ్ఘన్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ స్కోరు బోర్డును ముందుకు నడిపించారు. ఈ క్రమంలో సుదర్శన్ 81 పరుగుల వద్ద ఔటవగా, వీరిద్దరి మధ్య రెండో వికెట్‌కు 139 పరుగుల కీలక భాగస్వామ్యం నమోదైంది. ఆ తర్వాత కెప్టెన్ గిల్‌తో జతకట్టిన రాహుల్, తన క్లాస్ ఆటతీరుతో ఆకట్టుకుంటూ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే, శతకం సాధించిన మరుసటి బంతికే 100 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రాహుల్ పెవిలియన్ చేరాడు.

అనంతరం క్రీజులోకి వచ్చిన వికెట్ కీపర్ రిషభ్ పంత్‌తో కలిసి కెప్టెన్ గిల్ ఇన్నింగ్స్ కొనసాగించాడు. పంత్ తనదైన శైలిలో దూకుడుగా ఆడగా, గిల్ ఎంతో బాధ్యతాయుతమైన కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంటూ శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. వీరిద్దరూ అజేయంగా నాలుగో వికెట్‌కు 121 పరుగులు జోడించి తొలి రోజు ఆటను ముగించారు. గిల్ (103 బ్యాటింగ్), పంత్ (50 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.

మరోవైపు, ఆఫ్ఘనిస్థాన్ బౌలర్లు రోజంతా తీవ్రంగా శ్రమించారు. ముఖ్యంగా పేసర్లు తొలి రెండు సెషన్లలో భారత బ్యాటర్లను కొంతవరకు కట్టడి చేసే ప్రయత్నం చేసినా, చివరి సెషన్‌లో పూర్తిగా తేలిపోయారు. సలీం సఫీ రెండు వికెట్లు తీయగా, జియావుర్ రహ్మాన్ షరీఫీకి ఒక వికెట్ దక్కింది. రెండో రోజు ఉదయం బౌలర్లు తాజాగా ఉన్నప్పుడు పరిస్థితులు అనుకూలించవచ్చనే ఆశతో వారు రెండో కొత్త బంతిని కూడా తీసుకోలేదు. మొత్తంగా తొలి రోజు ఆట పూర్తిగా టీమిండియాకే సొంతమైంది.

# 80 కేజీల డెడ్‌లిఫ్ట్ ఎత్తడంతో గాయమైంది... ఆ సమయంలో మంచానికే పరిమితమయ్యాను: రకుల్ ప్రీత్ సింగ్

సేఫ్టీ బెల్ట్ లేకపోవడం వల్ల స్లిప్ డిస్క్ సమస్య వచ్చిందని వెల్లడి
గాయం కారణంగా 40 రోజుల పాటు మంచానికే పరిమితమయ్యానని వివరణ
డెడ్‌లిఫ్ట్‌ను ఒక ఈగో లిఫ్ట్ అని అభివర్ణించిన నటి
కష్టకాలంలో భర్త జాకీ భగ్నానీ అండగా నిలిచాడని వ్యాఖ్య



ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ తాను గతంలో ఎదుర్కొన్న తీవ్రమైన ఆరోగ్య సమస్య గురించి తాజాగా స్పందించారు. జిమ్‌లో శిక్షణ పొందుతున్న సమయంలో 80 కిలోల డెడ్‌లిఫ్ట్‌ను ఎటువంటి సేఫ్టీ బెల్ట్ లేకుండా ప్రయత్నించడం వల్ల స్లిప్ డిస్క్ బారినపడ్డానని, ఆ గాయం కారణంగా సుమారు 40 రోజుల పాటు మంచానికే పరిమితం కావాల్సి వచ్చిందని ఆమె తెలిపారు.

నేహా ధూపియా, అంగద్ బేడీలు నిర్వహిస్తున్న 'డబుల్ డేట్' టాక్ షోలో తన భర్త జాకీ భగ్నానీతో కలిసి పాల్గొన్న రకుల్, ఆనాటి చేదు అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. "మీ ట్రైనర్‌లు ఏం చెప్పినా సరే, డెడ్‌లిఫ్ట్ చేయడం అనేది అత్యంత ప్రమాదకరమైన వ్యాయామం. అది కేవలం ఒక ఇగో లిఫ్ట్ మాత్రమే. ఆనాడు నేను చేసిన చిన్న పొరపాటు స్లిప్ డిస్క్‌కు దారితీసింది" అని ఆమె పేర్కొన్నారు. ఆ గాయం కారణంగా కనీసం కదలలేని స్థితికి చేరుకున్నానని, నరాల సంబంధిత సమస్యలు కూడా తలెత్తాయని ఆమె వివరించారు.

ఎంతో చురుకుగా ఉండే తాను, రోజువారీ పనుల కోసం కూడా ఇతరులపై ఆధారపడాల్సి రావడం తనను మానసిక వేదనకు గురిచేసిందని రకుల్ తెలిపారు. "ఇది కేవలం శారీరక గాయమే కాదు, నన్ను మానసికంగానూ ఎంతో కృంగదీసింది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ఆ క్లిష్ట పరిస్థితుల్లో తన భర్త జాకీ భగ్నానీ తనకు అండగా నిలిచి ఎంతో ధైర్యాన్ని అందించారని ఆమె పేర్కొన్నారు.

2024 ఫిబ్రవరిలో గోవా వేదికగా వివాహం చేసుకున్న ఈ జంట, తమ వైవాహిక బంధానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను ఈ షోలో పంచుకున్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్..

## నిర్వహించిన మండిపల్లి సోదరులు..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి..
టీడీపీ నేత డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి కలిసి నిర్వహించిన..
ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుండి వినతులు స్వీకరణ.

రాయచోటి ,(కింగ్ )







వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను, అభ్యర్థనలను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, టిడిపి నేత మండిపల్లి లక్ష్మణ్ ప్రసాద్ రెడ్డిల దృష్టికి తీసుకురాగా, వాటిని శ్రద్ధగా విన్న మంత్రి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని మంత్రి మండిపల్లి పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి కూడా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు.

ప్రజా సేవకు అంకితభావంతో నిర్వహించిన ఈ ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజల నుండి విశేష స్పందన పొందింది.ప్రజల సంక్షేమమే మా ధ్యేయం ▪ ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రాధాన్యం అని మంత్రి తెలియజేశారు.

# మదనపల్లిలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు పర్యటన.

## నూతన పార్లమెంట్ కార్యాలయ నిర్మాణానికి స్థల పరిశీలన.

మదనపల్లి ,(కింగ్ )





మదనపల్లి పట్టణంలో తెలుగుదేశం పార్టీ నూతన పార్లమెంట్ కార్యాలయ భవన నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు , రాష్ట్ర పార్టీ ప్రముఖులు, వాస్తు నిపుణుల బృందంతో కలిసి ప్రత్యేకంగా పరిశీలించారు.

పార్టీ కార్యకర్తలకు మరింత సౌకర్యవంతంగా, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచే విధంగా కార్యాలయ నిర్మాణం చేపట్టాలనే లక్ష్యంతో ఈ పర్యటన నిర్వహించబడింది.


తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత, పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) ఆశయాలకు అనుగుణంగా, పార్టీని మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం కొనసాగుతోంది.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, అభివృద్ధి ఆలోచనలు, యువనేత నారా లోకేష్ చైతన్యవంతమైన నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత శక్తివంతంగా ముందుకు సాగుతోందని సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణాచారి, మదనపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షులు నాదెండ్ల అరుణ్ , ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామం నుంచి పార్లమెంట్ వరకు కార్యకర్తే పార్టీ బలం, ఎన్టీఆర్ ఆశయాలు,చంద్రబాబు అభివృద్ధి,లోకేష్ యువశక్తితో టీడీపీ విజయయాత్ర కొనసాగుతుందని సుగవాసి ప్రసాద్ బాబు తెలియజేశారు.

# రాయచోటి నియోజకవర్గ విద్యుత్ అభివృద్ధిపై.. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో ఉన్నతాధికారుల భేటీ.

రాయచోటి ,(కింగ్ )





రాయచోటి నియోజకవర్గంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా చేపట్టిన అభివృద్ధి పనులు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, విద్యుత్ మౌలిక సదుపాయాల విస్తరణ, అలాగే కొన్ని ప్రాంతాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల కొరత తదితర అంశాలపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో విద్యుత్ సేవలను మరింత మెరుగుపరిచేందుకు చేపట్టాల్సిన చర్యలు, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెండింగ్‌లో ఉన్న పనుల పురోగతి వంటి అంశాలపై మంత్రి గారు అధికారులతో సమీక్షించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు.

# సమ్మర్ కోచింగ్ క్యాంప్ లతో విద్యార్థుల్లో క్రీడాసక్తి: గంటా

విశాఖపట్నం,(కింగ్ )

విద్యార్థుల్లో క్రీడాసక్తి కలిగించడానికి సమ్మర్ కోచింగ్ క్యాంప్ లు ఉపయోగపడతాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మధురవాడ జోన్ పరిధిలో శనివారం జరిగిన జీవీఎంసీ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడలకు కూటమి ప్రభుత్వం విశేషమైన ప్రాధాన్యమిస్తోందని, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభాపాటవాలు కనబరిచిన క్రీడాకారులకు ఉన్నతోద్యోగం, నగదు, ఇంటి స్థలంతో పాటు అకాడమీ ఏర్పాటు కోసం స్థలాన్ని అందజేస్తోందని వివరించారు. బాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధుకు అకాడమీ కోసం విశాఖలోనే భూమి కేటాయించారన్నారు. గచ్చిబౌలి మాదిరిగా కొమ్మాదిలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్.. అంతర్జాతీయ దివ్యాంగులు స్టేడియాన్ని నిర్మించనున్నట్టు తెలిపారు. విశాఖను క్రీడా హబ్ గా చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో క్రీడా కోటా అమలు చేస్తున్నామన్నారు. 15 ఏళ్ల యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీలా క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలనే సంకల్పంతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. క్రీడల కోసం విస్తృత సౌకర్యాలను కల్పించడమే కాకుండా అన్ని విధాలా ప్రోత్సహిస్తామని చెప్పారు. అనంతరం కరాటే, తైక్వాండో, బాక్సింగ్, బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, షూటింగ్ గేమ్, బాడ్మింటన్, యోగా, కబడ్డీ, అథ్లెటిక్స్, నెట్ బాల్, హ్యాండ్ బాల్ తదితర క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు టీ షర్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో



జోనల్ కమిషనర్లు అయ్యప్ప నాయుడు, ఎం.విజయ్ కుమార్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, మాన్యాల సోంబాబు, పిల్లా వెంకట్రావు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, కంటుభుక్త రామానాయుడు, గరే గుర్నాథ్, మొల్లి లక్ష్మణరావు, నాగోతి సత్యనారాయణ, లొడగల జానకిరాం, చెట్టుపల్లి సన్యాసిరావు, గరే సదానంద, కాళ్ల నగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# “బడి పిలుస్తోంది“లో అడ్మిషన్లు ఇచ్చిన గంటా

విశాఖపట్నం,(కింగ్ )

కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా విద్యా బోధన చేస్తున్న ప్రభుత్వ స్కూల్స్ లో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. జీవీఎంసీ 5 వ వార్డు సాయిరాం కాలనీ ప్రభుత్వ స్కూల్ లో “బడి పిలుస్తోంది“ కార్యక్రమంలో శనివారం పాల్గొని విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చారు. భీమిలి నియోజకవర్గంలో ప్రభుత్వ స్కూల్స్ లో 100 శాతం అడ్మిషన్లు సాధించాలన్నారు. చంద్రంపాలెం హైస్కూల్లో టెన్త్ క్లాస్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా గంటా అభినందించారు. కార్యక్రమంలో డీఈఓ ప్రేమ్ కుమార్, ఆర్.జె.డి. భాస్కర్, ఎంఈఓ రవీంద్ర, చంద్రంపాలెం హెడ్ మాస్టర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి దేంగా సమన్వయంతో పనిచేయాలి

## గొలుగొండఎంపీపీ గజ్జలపు మణికుమారి

గొలుగొండ అనకాపల్లి జిల్లా ,(కింగ్ )

శనివారం గొలుగొండ మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గజ్జలపు మణి కుమారి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రజా సమస్యలు పరిష్కారం గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలు సంక్షేమ పథకాలు పురోగతిపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. రెవెన్యూ విద్యాశాఖ ఉపాధి హామీ పథకం గ్రామీణ నీటి సరఫరా వెలుగు ఇరిగేషన్ తదితర శాఖల పనితీరును సమీక్షించారు. పలు గ్రామాలలో త్రాగునీటి కొరత సాగునీటి అవసరాలు భూ సంబంధిత సమస్యలు ఉపాధి పనుల అమలు పాఠశాలలో మౌలిక సదుపాయాలు పై సభ్యులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీపీమణికుమారి మాట్లాడుతూ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రెవెన్యూ శాఖ పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సభ్యులు సూచించారు విద్యాశాఖ పాఠశాలలో హాజరు శాతం పెంపు విద్యా ప్రమాణాల మెరుగుదల అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పనపై చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఉపాధి హామీ పథకం పనులను పారదర్శకంగా నిర్వహించి గ్రామీణ పేదలకు ఎక్కువ ఉపాధి అవకాశాలను కల్పించాలని. సభ్యులు కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో శ్రీనివాసరావు మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ వైస్ ఎంపీపీలు సుర్ల ఆదినారాయణ జక్కు నాగమణి డిప్యూటీ తాసిల్దార్ సైన్లు చోద్యం కోపరేటివ్ సొసైటీ చైర్మన్ చిటికెల సాంబమూర్తి చీడిగుమ్మల కోపరేటివ్ సొసైటీ చైర్మన్ భీమిరెడ్డి సత్యనారాయణ ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు



# కార్యకర్త మెడికల్ ఖర్చులకు వాసుపల్లి రూ.5000 ఆర్థికసాయం

## ఇంటికి వెళ్లి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమార్

విశాఖపట్నం.,(కింగ్ )

వైసిపి కార్యకర్త మెడికల్ ఖర్చుల నిమిత్తం రూ.5000లు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆర్థిక సహాయం చేశారు. దక్షిణ నియోజకవర్గం 33 వ వార్డు అధ్యక్షుడు ముత్తాబత్తుల రమేష్, మాజీ కార్పొరేటర్ పత్తిరపల్లి రాము ద్వారా వాసుపల్లి గణేష్ కుమార్ విషయం తెలుసుకొని గోవింద రోడ్డు ప్రాంతంలో నివసిస్తున్న కార్యకర్త ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం అందించారు. గత ఎన్నికల సమయంలో జెండా తగిలి ఒక కన్ను పోయింది. ఇదే కార్యకర్త ఇప్పుడు ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఇంట్లోనే ఉండడంతో ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. ఇటీవల శస్త్ర చికిత్స చేసుకోవడంతో మెడికల్ ఖర్చులకు అవసరమైన కొంత నగదును వాసుపల్లి సొంత నిధులతో సాయం చేశారు. త్వరగా ఆరోగ్యం మెరుగుపడాలని ఆకాంక్షించారు. ప్రతి కార్యకర్తకు కొండంత అండగా వైసిపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. దక్షిణ నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు ఏ కష్టంలోనైనా తాను ముందు ఉంటానని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం మళ్ళీ రావాలని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నా ఇటువంటి కరుడు కట్టిన ప్రేమ కలిగిన కార్యకర్తలు ఎంతోమంది ఎదురుచూస్తున్న కళ నెరవేరుతుందని ఈ సందర్భంగా



వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ లింగం శ్రీను,జిల్లా జనరల్ సెక్రటరీ గనగల రామరాజు,సౌత్ సాంస్కృత భాగం ప్రెసిడెంట్ సూర్య నాయుడు, సౌత్ యూత్ ప్రెసిడెంట్ తాడి రవితేజ, సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్,పత్తిరపల్లి ధర్మరావు, శివ రెడ్డి , పులి తదితరులు పాలుగున్నారు.

# ఈదురుగాలులతో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

## యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేస్తున్నాం..

## ఏఈ సుబ్రహ్మణ్యం

గోకవరం ,(కింగ్ )

గోకవరం మండల పరిధి గ్రామాల్లో శనివారం సాయంత్రం భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. ఈ వర్షం బీభత్సానికి నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు. గోకవరం మండల పరిధిలో ఉన్న కొత్తపల్లి, కామరాజుపేట, గంగంపాలెం, ఠాకూర్ పాలెం, గాదెలపాలెం గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మెయిన్ ఫీడర్ లైన్ కావడంతో హుటాహుటిన విద్యుత్ శాఖ ఎఇ సుబ్రహ్మణ్యం వారి సిబ్బందితో ఆ గ్రామాలకు వెళ్లి పర్యవేక్షించగా సుమారు 15 నుండి 20 దాకా విద్యుత్ స్తంభాలు నేలకూలాయని తెలిపారు .ఈ విద్యుత్ అంతరాయ పునర్ధణ పనులను వేగవంతంగా చేస్తున్నామని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఎఇ కోరారు. ప్రకృతి వైఫల్య రిత్యా జరుగుతున్న

ఈ పరిణామాలకు విద్యుత్ స్తంభాలు ఒక్కసారిగా భారీగా నేలకొరవడంతో

విద్యుత్ అంతరాయం ఏర్పడిందని తెలిపారు. విద్యుత్ సిబ్బందికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ వేగవంతం చేసి విద్యుత్ సరఫరాను అందించేందుకు తగు చర్యలు తీసుకున్నట్లు ఏఈ సుబ్రహ్మణ్యం తెలిపారు.



# గూడ్స్ వెహికల్ లో 25 మంది కూలీలు ప్రయాణించిన వెహికల్ సీజ్



చింతూరు ,(కింగ్ )

చతిస్గడ్ కు చెందిన బొలెరో వెహికల్ లో 25 మందికి కూలీలను ప్రయాణం చేస్తుండగా ఎస్ఐ చింతూరు చెక్ రిపోర్ట్ రాసి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గారికి సమర్పించినారు. 19000 ఫైన్ విధించినారు. కూలీలు గాని, విహారయాత్రలకు వచ్చేవారు గానీ గూడ్స్ వెహికల్ లో ప్రయాణించిన వెహికల్ సీజ్ చేయడం జరుగుతుందని తెలియజేయడమైనది. ఇట్లు ఎస్ఐ చింతూరు

# చింతూరు మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ సమక్షంలో టీడీపీలో చేరిన 60 కుటుంబాలు



చింతూరు ,(కింగ్ )

యం,ఎల్,ఏ మిర్యాల శిరీష భాస్కర్ గారి అధేనుషరం చింతూరు మండల పరిధిలోని కల్లేరు పంచాయతీ మధుగురు గ్రామంలో తెలుగుదేశం పార్టీలోకి భారీ వలసలు చోటుచేసుకున్నాయి. చింతూరు మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ గారి సమక్షంలో మధుగురు గ్రామానికి చెందిన సుమారు 60 కుటుంబాలు సీపీఎం పార్టీను వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా మధుగురు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ గారు పార్టీలో చేరిన వారందరికీ టీడీపీ పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మొహమ్మద్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై, పార్టీ సిద్ధాంతాలపై నమ్మకంతోనే ఈరోజు ఇంత పెద్ద ఎత్తున కుటుంబాలు పార్టీలో చేరడం సంతోషకరం. మండలంలో పార్టీ బలోపేతానికి, మధుగురు గ్రామ సమగ్ర అభివృద్ధికి కొత్తగా చేరిన వారందరితో కలిసికట్టుగా ముందుకు సాగుతాం. ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. అని ఆయన హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన గ్రామస్థులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారి సంక్షేమ పథకాలు, జమాల్ ఖాన్ నాయకత్వం పట్ల ఆకర్షితులమై తాము టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చింతూరు మాజీ మండల అధ్యక్షులు జహంగీర్ మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సల్మాన్ రాజు ,చింతూరు మండల మహిళా కార్యదర్శి పోడియం సావిత్రి, సత్తిబాబు,చింతూరు మాజీ సర్పంచ్ సోడే శ్రీను మరియు మధుగురు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరద సహాయక ముందస్తు చర్యల మీటింగ్ సందర్భంగా సిపిఎం పార్టీ పోలవరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముందస్తుగా తీసుకోవాల్సిన కొన్ని సహాయ చర్యలపై కలెక్టర్ కి వినతి పత్రం

చింతూరు ,(కింగ్ )

చింతూరు :-06-06-2026:- విలీన నాలుగు మండలాల్లో ముందస్తు వరద సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినీతపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పల్లపు వెంకట్ మాట్లాడుతూ ుప్రస్తుత వర్షాకాలం/వరదల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో, పోలవరం ప్రాజెక్టు ముంపు పరివాహక ప్రాంతాల్లోని (ముంపు మండలాలు) వేలాది నిర్వాసిత కుటుంబాలు తీవ్ర భయాందోళనల నడుమ కాలం వెళ్లదీస్తున్నాయి.



గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, వరదలు సంభవించక ముందే యంత్రాంగం అప్రమత్తమై ముందస్తు సహాయక చర్యలు కోరుచున్నాము.

ుకావున, సిపిఎం పోలవరం జిల్లా కమిటీ తరపున ఈ క్రింది డిమాండ్లను మీ పరిశీలనకు సమర్పిస్తూ, తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నాము:

×ుముఖ్యమైన డిమాండ్లు:

ు1)పునరావాస కేంద్రాల ముందస్తు ఏర్పాటు:

వరద ముప్పు ఉన్న ప్రతి గ్రామానికి సరిపడా పునరావాస కేంద్రాలను ఇప్పుడే సిద్ధం చేయాలి. వాటిలో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, మరియు వైద్య సదుపాయాలు ముందుగానే ఏర్పాటు చేయాలి.

2)ునిత్యావసర వస్తువుల నిల్వ:

ముంపునకు గురై బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయే ముంపు గ్రామాలు, కొండప్రాంత గ్రామాలకు కనీసం 3 నుండి 4 నెలలకు సరిపడా బియ్యం, పప్పులు, కిరోసిన్, మరియు ఇతర నిత్యావసర వస్తువులను ముందస్తుగా సరఫరా చేసి నిల్వ ఉంచాలి.

3)ువైద్య సహాయం - అత్యవసర మందులు:

వరద ప్రభావిత మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో (ూఎజం) తగినంత మంది వైద్యులను, సిబ్బందిని అందుబాటులో ఉంచాలి. పాముకాటు మందులు (ూత్ఱ-జవఅశీఎ), డీహైడ్రేషన్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మరియు అంటువ్యాధులు ప్రబలకుండా అవసరమైన మందులను సిద్ధం చేయాలి.

4)ురవాణా, కమ్యూనికేషన్ సౌకర్యాలు:

వరదల్లో చిక్కుకుపోయే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి తగినన్ని పడవలు (దీశ్ఖ్ం), లైఫ్ జాకెట్లు, మరియు మోటార్ లాంచీలను సిద్ధంగా ఉంచాలి. కమ్యూనికేషన్ దెబ్బతినకుండా సాటిలైట్ ఫోన్లు, వైర్‌లెస్ సెట్లను అందుబాటులో ఉంచాలి.

5)ుపశుగ్రాసం మరియు జంతు సంరక్షణ:

ప్రజలతో పాటు వారి పశువులను కూడా రక్షించడానికి తగినన్ని పశు గ్రాసం (ఖీశీసంవతీ) నిల్వలను మరియు పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలి.

6)ుపరిహారం మరియు సహాయక ప్యాకేజీ:

గత వరదల్లో నష్టపోయిన బాధితులకు ఇంకా అందవలసిన పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలి. ఈ ఏడాది ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న ప్రతి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించేందుకు నిధులు సిద్ధం చేయాలి.

ుపోలవరం ముంపు బాధితుల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడానికి జిల్లా యంత్రాంగం యుద్ధప్రాతిపదికన స్పందించి, సర్వసన్నద్ధంగా ఉండాలని సిపిఎం జిల్లా కమిటీగా డిమాండ్ చేస్తున్నాము. ఈ విషయంలో ప్రభుత్వం మరియు కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులి సంతోష్ కుమార్. మేకల నాగేశ్వరావు. బాబు బురయ్య. సాయం చిన్నబాబు. విఆర్ పురం ఎంపీపీ కారం లక్ష్మి. చిన్నమటపల్లి ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్.పెద్దార్కూర్ ఎంపీటీసీ ధర్మల అమ్మాజీ. నాయకులు సుందరయ్య. పోడియం లక్ష్మణ్. కారం సుబ్బారావు. పంకు సత్తిబాబు. గొల్లపూడి లక్ష్మణరావు. తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వ ఉద్దేశం...

# ఎమ్ఎస్ఎమ్ఈలకు రూ.111కోట్ల చెక్కును అందజేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్...

## రావులపాలెంలో రూ.1.52 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం శంకుస్థాపనలో

**పాల్గొన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**











రావులపాలెం,(కింగ్ )

ప్రతీ కుటుంబంలోనూ ఆర్థిక అభివృద్ధి జరగాలనేదే కూటమి ప్రభుత్వ ఉద్దేశ్యమని ఎమ్ఎస్ఎమ్ఈ, సెర్ప్, గ్రామీణ అభివృద్ధి పేదరిక నిర్మూలన సంస్థ, ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. రావులపాలెంలో శనివారం జరిగిన అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కలిసి పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా మంత్రి శ్రీనివాస్ వీజీబిరామ్ జీ నిధులు రూ.1కోటితో జూనియర్ కళాశాల నుంచి శ్మశాన వాటిక వరకూ బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీజీబిరామ్ జీ నిధులు రూ.40 లక్షలతో 6వ వార్డులో వాటర్ ట్యాంకు వీధిలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామపంచాయతీ నిధులు రూ.12లక్షలతో కాపు కళ్యాణ మండపం నుంచి గోలి సత్యవతి ఇంటి వరకు నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీని ప్రారంభించారు.అనంతరం రావులపాలెంలో జరిగిన సభలో ఎమ్ఎస్ఎమ్ఈ ద్వారా 82 మందికి రూ.4.86 కోట్లు, పీఎంఏజేవై 30 మందికి రూ.33 లక్షలు, ట్రెకేర్ ముగ్గురికి రూ.3 లక్షలు, 588 గ్రూపులకు బ్యాంకు లింకేజ్ రూ.106 కోట్లు, మొత్తం రూ.111.19 కోట్ల విలువైన చెక్కును ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సీనియర్ బండారు సత్యానందరావు ఎమ్ఎస్ఎమ్ఈలను ప్రోత్సహించడంలో వినూత్నంగా ముందుకు వెళ్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్దేశాలను ప్రజలకు అందించాలనే లక్ష్యంతో రావులపాలెంలో ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి, ఇద్దరు ఉద్యోగులను నియమించి కొత్త కొత్త ఆలోచనలతో ఎవరు పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చినా, వారికి తగిన సహకారం అందించేలా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. 2047 విజన్ లో భాగంగా భారతదేశ జిడిపి అభివృద్ధి చెందాలి అంటే గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతి కుటుంబంలోనూ ఆర్థిక అభివృద్ధి జరగాలనేది ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ ల ఆలోచన అన్నారు. భారతదేశంలోని ప్రజలకు అవసరమైన ఉత్పత్తులను ఉత్పత్తి చేయడంతో పాటు, ఎగుమతులను సైతం ప్రోత్సహించడానికి కృషి చేస్తున్నామన్నారు. అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజల్ని ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఆలోచన ఒక్క ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మాత్రమే చేస్తుందన్నారు. పక్క రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రంలో మాత్రమే ఈ విధమైన దృక్పథం కనబడుతుందన్నారు. మన యువతకు అవకాశాలు రావాలనేది యువ నాయకులు నారా లోకేష్ ఉద్దేశం అన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా స్వయం ఉపాధి పథకాలను విస్తృతంగా ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈలో రూ.1కోటి పెట్టుబడితో ఏదైనా పరిశ్రమ స్థాపిస్తే పదిమంది వరకు ఉపాధి కల్పించవచ్చన్నారు. ఇదే భారీ పరిశ్రమలు అయితే రూ 1కోటి పెట్టుబడికి ఒక్క ఉద్యోగం మాత్రమే వచ్చే అవకాశం ఉందన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈలకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు సైతం సహకరిస్తున్నాయన్నారు. ఎమ్ఎస్ఎమ్ఈ ఇన్సెంటివ్ ల కింద గత సంవత్సరం రూ.500 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం కూడా మరొక రూ.500 కోట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల ముందు యువత ఎంతోమంది డిఎస్సీ కోసం ఎదురుచూపులు చూసారన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై కూడా ప్రతిపక్షానికి చెందినవారు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. శుక్రవారం సంబంధిత శాఖ అధికారులు ఈ అంశంపై స్పందిస్తూ పూర్తి వివరణతో, ఆధారాలతో ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. పారదర్శకంగా జరిగిన డీఎస్సీ నియామకాలపై ఇష్టం వచ్చినట్లుగా ఆరోపణలు చేయటం తగదన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై సందేహాలు ఉత్పన్నం చేయడానికి మాత్రమే ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏ విధమైన అభివృద్ధి చేయలేకపోయారని, ఒక్క డీఎస్సీ కూడా వెయ్యలేకపోయారని, బటన్ నొక్కితే చాలనే ఆలోచనతో ప్రభుత్వాన్ని నడిపారని విమర్శించారు. ఈ రెండు సంవత్సరాల్లో గ్రామాల్లో జరిగినంత అభివృద్ధి వైసీపీ ఐదేళ్ల హయాంలో జరిగిందా? అనేది ప్రజలు ఆలోచించాలన్నారు.







రావులపాలెంలో తాను రెండు రహదారులను ప్రారంభించానన్నారు. అక్కడి స్థానిక ప్రజలు ఎమ్మెల్యే సత్యానందరావును ప్రశంసిస్తూ ఉన్నారన్నారు. ఈ విధంగా రహదారులు సడ



# మదనపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలన్నీ వార్షిక తనిఖీలో భాగంగా.

## రిజిస్ట్రేషన్ స్టాంపులు శాఖ కడప డీఐజీ రామలక్ష్మి పట్నాయక్ సందర్శన.

### గ్రామకంఠం, అసైన్డ్ ఇండ్ల పట్టాల రిజిస్ట్రేషన్ లకు ప్రభుత్వ అనుమతులు..

### పాత్రికేయులకు వివరాలు తెలియజేసిన డీఐజీ.- హాజరైన సబ్ రిజిస్టర్ గురుస్వామి..

### వీరిని ఘనంగా సన్మానించిన స్టాంప్ వెండర్స్..

మదనపల్లి ,(కింగ్ )

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని శనివారం రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ కడప డిఐజి రామలక్ష్మీ పట్నాయక్ వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. రికార్డులు పరిశీలించి ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ







గ్రామకంఠం నివాసములకు పదేళ్లు అనుభవంలో ఉన్న, అసైన్డ్ పట్టా ఇండ్ల స్థలములు, ఇండ్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపడుతున్నట్లు తెలిపారు. జీవో నెంబర్ 297 ద్వారా గ్రామ కంఠం భూములకు, జీవో నెంబర్ 306 ద్వారా పదేళ్ల అనుభవం ఉన్న అసైన్డ్ పట్టా ఉన్న ఇండ్ల స్థలములకు జి.వో లోని నియమ నిభందనల ప్రకారము, ఇండ్లకు రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని రైతులు, అసైన్డ్ పట్టా ఇండ్ల పట్టాలు, ఇండ్ల స్థలములు కలిగిన అర్హులు వినియోగించుకొని తమ అసైన్డ్ పట్టా స్థలాలు, నివాస గృహాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. మదనపల్లి సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో సేవలన్నీ పారదర్శకంగా జరుగుతున్నాయని, ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ఆమె తెలియజేశారు . సబ్ రిజిస్ట్రార్ గురుస్వామి పనితీరు వల్ల రాష్ట్ర ఖజానాకు ఏడాదిలో రూ.85.65 కోట్లు జమ చేసేటట్లు లక్ష్యముగా ప్రతి పాదనలు సిద్దము చేశారు. ప్రతినెల సరాసరిన రూ.7 కోట్ల రాబడి లక్ష్యముగా రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. వివాదాస్పద స్థలాలకు రిజిస్ట్రేషన్ లు చేయకుండా గురుస్వామి చాలా స్పష్టంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. విద్యార్థుల తరగతులు ప్రారంభం కావడంతో వారికి ఆదాయ సర్టిఫికెట్ చాలా అవసరమని, ఇందుకు పది రూపాయల బిల్లా అవసరమని,దీంతోపాటే 100 రూపాయల స్టాంపు కొరతగా ఉందని, ఫ్రాంక్ లైన్ మిషన్ లేకపోవడం వల్ల నివాస గృహాల పైన రూ 50 లక్షలకు పైగా రుణాలు తీసుకునే లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నట్లు విలేకరులు ఆమె దృష్టికి తెచ్చారు.నాసిక్ నుంచి స్టాంప్స్ రావాల్సి ఉందని, అవసరమైన మేర స్టాంప్స్ ను తెప్పించుకోవడానికి చర్యలు తీసుకొని, ఫ్రాంక్ లైన్ మిషన్ సమస్యను కూడా పరిష్కరిస్తామని ఆమె పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ శాఖ నుంచి పారదర్శక సేవలు అందిస్తున్నామన్నారు. స్లాట్ విధానము,1బి, అడంగల్ ఆటో మ్యుటేషణ్ విధానము ప్రజలకు ఎంతో సౌలభ్యముగా వున్నదని తెలిపారు. ఓ.టి.పి. విధానము వలన ప్రజలకు పారదర్శికముగా, వేగముగా సేవలు అందిస్తున్నట్లు తెలిపినారు. ఈ సందర్భంగా స్టాంప్ వెండర్స్ డీఐజీ రామలక్ష్మి పట్నాయక్ ను కలిసి శాలువతో సత్కరించారు. అదేవిధంగా సబ్ రిజిస్టర్ గురుస్వామిని సన్మానించారు.

### బెంగళూరులోని ప్రతిష్టాత్మక ఐటీ సంస్థ అయిన..

# మైక్రోసాఫ్ట్ కంపెనీని సందర్శించిన...




### మిట్స్ యూనివర్సిటీకి చెందిన 90 మంది విద్యార్థులు, అధ్యాపకుల బృందం..

మదనపల్లి

మదనపల్లి సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం ఆధ్వర్యంలో బి.టెక్ మొదటి సంవత్సరం డేటా సైన్స్‌కు చెందిన 90 మంది విద్యార్థులు, అధ్యాపకుల బృందం కలిసి ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా బెంగళూరులోని ప్రతిష్టాత్మక ఐ.టి సంస్థ అయిన మైక్రోసాఫ్ట్ కంపెనీని సందర్శించారు. ఈ వివరాలను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్



సి యువరాజ్ తెలియజేశారు. విద్యార్థులకు పరిశ్రమ అనుభవం, పరిశోధనలపై అవగాహన అందించడమే ఈ విజిట్ ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు నాన్సీ రవాలియా మరియు పృథ్వీ ఎస్ లు డేటా అనలిటిక్స్, కృత్రిమ మేధస్సు (ఏఐ), క్లౌడ్ టెక్నాలజీలు వంటి తాజా సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన, ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. అలాగే మైక్రోసాఫ్ట్ సంస్థలో కొనసాగుతున్న పరిశోధనలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, బిగ్ డేటా అనలిటిక్స్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, క్వాంటం కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో మైక్రోసాఫ్ట్‌లో విస్తృత స్థాయిలో పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు నూతన జెనెరేటివ్ ఏ.ఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకొని , భవిష్యత్ కెరీర్‌కు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్.ఎం. కిరణ్ కుమార్, మంజుల, విద్య శ్రీ మరియు భార్గవ కృష్ణ ల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సహకార సంగం పంట రుణాలు మంజూరు

## సింగిల్ విండో అధ్యక్షులు గజ్జల సీతయ్య చేతులమీదుగా అందజేత

రామసముద్రం ,(కింగ్ )

అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్య మంత్రి చంద్రబాబు సారధ్యం లో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మండల రైతు సహకార సంఘం అధ్యక్షులు గజ్జల సీతప్ప పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సహకార సంఘం లో శనివారం ఆయన పాల్గొని రైతులకు మంజూరైన 24 లక్షల రూపాయలను ఋణ దాతలకు అందజేశారు,సీతయ్య మాట్లాడుతూ రైతుల సంక్షేమం మరియు అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు, సహకార సంఘం తరుపున రైతులకు పంట రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, మండల సహకార సంఘం కు త్వరలో 5 కోట్లు మంజూరు చేయడం జరుగుతుందని ఆసక్తి గల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు టిడిపి ప్రభుత్వం అంటే రైతుల



ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు గజ్జల సీతయ్య, సింగిల్ విండో సి ఈ వో చంద్రశేఖర్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# నవచేతన సంజీవిని కార్యక్రమంపై శిక్షణ..

బి. కొత్తకోట ,(కింగ్ )



ంరాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని నుండి 6 సంవత్సరాల లోపు చిన్నారులలో శారీరక, మానసిక వికాస లోపాలను ముందే గుర్తించేందుకు "నవచేతన - సంజీవిని" అనే సరికొత్త ఏఐ (కృత్రిమ మేధస్సు) ఆధారిత మొబైల్ యాప్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది.ు ఇందులో భాగంగా ములకలచెరువులో మండలంలోని అంగన్వాడి కర్తలకు ప్రత్యేక శిక్షణ: ఈ యాప్ వినియోగం మరియు పిల్లల 'బాల్య వికాస (ఈసీడ్ ) స్క్రీనింగ్' విధానాలపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీడీపీఓ లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు మరియు కార్యకర్తలకు విడతల వారీగా ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు శాస్త్రీయ పర్యవేక్షణసాంకేతిక పరిజ్ఞానం సహాయంతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం చిన్నారుల ప్రవర్తనా మార్పులు, ఎదుగుదలలో లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు అందించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బి. కొత్తకోట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ భాగ్యమ్మ. సూపర్వైజర్ హిజద్ ప్యారి. రాధమ్మ. రామలక్ష్మి. అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మదనపల్లిలోని ప్రముఖ ఆలయం..

### శ్రీ వరాల ఆంజనేయ స్వామి ఆలయానికి

# బోరు వితరణ చేసిన.

### ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి తుమ్మల కృష్ణప్ప నాయుడు ( టికేఎన్ )..

### భక్తుల నుండి అభినందనలు అందుకున్న కృష్ణప్ప నాయుడు.

మదనపల్లి ,(కింగ్ )

మదనపల్లి పట్టణం, మల్లికార్జున సర్కిల్ సమీపంలోని ప్రముఖ ఆలయం అయిన శ్రీ వరాల ఆంజనేయస్వామి ఆలయంలో తాగునీటి సమస్య ఏర్పడింది. ఆలయం కు వచ్చే భక్తులకు వినియోగించే అవసరమైన నీరు, తాగునీరు కోసం భక్తులు, ఆలయ కమిటీ నిర్వహకులు ఇబ్బందులు పడేవారు. ఆలయ కమిటీ నిర్వాహకులు సూచనల మేరకు భక్తులు ఎదుర్కొంటున్న నీటి





సమస్యను పరిష్కారం చేసేలా ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి తుమ్మల కృష్ణప్ప నాయుడు( టీకేఎన్ ) తన సొంత నిధులతో బోరు డ్రిల్లింగ్ చేసేందుకు ముందుకు వచ్చారు. ఆలయం పరిసర ప్రాంతంలో బోరు వాహనాన్ని తీసుకువచ్చి డ్రిల్లింగ్ చేశారు. ప్రతిరోజు ఆలయముకు వచ్చే భక్తులకు అవసరమైన నీళ్లు పడ్డాయి. ఈ నీటితో శ్రీ వరాల ఆంజనేయ స్వామి ఆలయంలో నెలకొన్న నీటి సమస్య పరిష్కారం అయ్యే అవకాశం కలిగింది. మదనపల్లి పట్టణం, పరిసర ప్రాంతాల్లోని భక్తులు శ్రీ వరాల ఆంజనేయ స్వామి ఆలయాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. ప్రతిరోజు ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాలకు అనేకమంది భక్తులు హాజరై స్వామి వారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తారు. ఈ ఆలయంలో భక్తులు పూజలు చేస్తే మొక్కుకున్న మొక్కులు తీరుతాయని నమ్మకం ఉంది. అందుకనే భక్తుల సౌకర్యార్థం కృష్ణప్ప నాయుడు తన సొంత నిధులతో బోరు వేయించారు. టికేఎన్ ను ఆలయ కమిటీ నిర్వహకులు, భక్తులు ప్రత్యేకంగా అభినందించారు.

# అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం..

### పలు అంశాలపై ఆర్డీవో, ఎంపిడిఓ, తహసీల్దార్ అధికారులకు మంత్రి ఆదేశాలు.

### మండల పరిషత్ కార్యాలయంలో రాయచోటి అభివృద్ధి, సంక్షేమ పనులపై..

## మంత్రి రాంప్రసాద్ రెడ్డి సమీక్ష..







రాయచోటి ,(కింగ్ )

రాయచోటి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి పరిధిలోని పలు అంశాలపై ఆర్డీవో, ఎంపిడిఓ,తహసీల్దార్, ఇతర అధికారులకు ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అలాగే నియోజకవర్గంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# జల ధార-జలహారతి పనులు గడువులోగా పూర్తి చేయాలి

## జల సంరక్షణ పనుల అమలులో నంద్యాల జిల్లా రాష్ట్ర సగటు కంటే మెరుగ్గా ఉంది

## మిగిలిన పనులను వేగవంతంగా గ్రౌండింగ్ చేసి పూర్తి చేయాలి

## జల ధార-జలహారతి కార్యక్రమంతో భూగర్భ జలాల పెంపే లక్ష్యం

నంద్యాల ,(కింగ్ )

జల ధార ▪ జలహారతి కార్యక్రమం కింద చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడంతో పాటు, ఇంకా ప్రారంభం కాని పనులను తక్షణమే గ్రౌండింగ్ చేసి వేగవంతంగా అమలు చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శనివారం అమరావతి సచివాలయం నుంచి జల ధార ▪ జలహారతి కార్యక్రమం పనుల పురోగతిపై నిర్వహించిన రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో వారు జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఇరిగేషన్ శాఖ, డ్వామా శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి జిల్లాలో జల ధార – జలహారతి కార్యక్రమం కింద చేపడుతున్న పనుల పురోగతిని వివరించారు. జిల్లాలో మొత్తం 2,158 పనులు మంజూరు కాగా, వాటిలో 668 పనులు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులను త్వరితగతిన గ్రౌండింగ్ చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. జిల్లాల వారీగా పనుల పురోగతిని రాష్ట్ర సగటుతో పోల్చి సమీక్షించిన సందర్భంగా నంద్యాల జిల్లా పనితీరు రాష్ట్ర సగటు కంటే మెరుగ్గా ఉన్నట్లు తెలిపారు. అయితే మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు సంబంధిత శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జల ధార – జలహారతి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) ద్వారా కేంద్ర ప్రభుత్వం అధిక శాతం నిధులు అందిస్తున్నందున, వాటిని సమర్థవంతంగా వినియోగించి పనులను వేగవంతం చేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. ముఖ్యంగా భూగర్భ జలాల పెంపు, నీటి సంరక్షణ, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడే పనులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

కొలిమిగుండ్ల అభివృద్ధి నమూనా రాష్ట్రస్థాయిలో ప్రదర్శన

వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా కొలిమిగుండ్ల మండలంలో చేపట్టిన వినూత్న అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ సక్సెస్ స్టోరీగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, మంత్రికి వివరించారు. ముఖ్యంగా క్యాస్కేడ్ నంబర్–26 పరిధిలో నాలుగు చెరువులను పరస్పరం అనుసంధానం చేసి వర్షపు నీటి నిల్వ, భూగర్భ జలాల పెంపుదల, సాగునీటి లభ్యతలో సాధించిన ఫలితాలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ విధానం గ్రామీణ ప్రాంతాల్లో జలవనరుల సంరక్షణకు ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు.

జిల్లాలో భూగర్భ జలాల స్థాయిలను క్రమం తప్పకుండా పరిశీలించేందుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని గ్రామాల్లో పీజోమీటర్లు అందుబాటులో లేని కారణంగా ప్రత్యామ్నాయంగా ఓపెన్ అబ్జర్వేషన్ బావులను ఎంపిక చేసి వాటి ద్వారా నీటి మట్టాలను కొలిచే ప్రక్రియను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు కావడానికి టెక్నికల్ అసిస్టెంట్లకు ప్రత్యేక శిక్షణ అందించడంతో పాటు కొలతలు తీసేందుకు అవసరమైన పరికరాలను కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. భూగర్భ జలాల స్థాయిలను క్రమం తప్పకుండా నమోదు చేయడం ద్వారా నీటి వనరుల నిర్వహణ, భవిష్యత్ ప్రణాళికల రూపకల్పన మరింత శాస్త్రీయంగా చేపట్టే అవకాశం ఉంటుందని కలెక్టర్ వివరించారు.

# సంక్షేమం-సుపరిపాలన దిశగా రెండేళ్లు పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం.

## సంక్షేమ పథకాల అమలుతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యం.

## నంద్యాల జనసేన పార్టీ నేత మారాసు గురుబాబు



నంద్యాల ,(కింగ్ )

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంక్షేమం--సుపరిపాలన దిశగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి నంద్యాల జనసేన పార్టీ నేత నంద్యాల జనసేన పార్టీ నేత మారాసు గురుబాబు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తుండగా,అన్నదాత సుఖీభవ పథకం కింద రైతు కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వ పీఎం–కిసాన్ సాయంతో కలిపి సంవత్సరానికి రూ. 20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు వికలాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు.. వృద్ధాప్య పెన్షన్ను రూ. 4 వేలకు, వికలాంగుల పెన్షన్ను రూ. 6 వేలకు పెంచినట్లు తెలిపారు. దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారని, పేదలు, కూలీల కోసం అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి రూ. 5కే నాణ్యమైన భోజనం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడంతో పాటు పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నంద్యాల జనసేన పార్టీ నేత మారాసు గురుబాబు తెలిపారు.

# డోన్ సబ్ డివిజన్ కు సంబంధించి నేర సమీక్ష సమావేశం ఏర్పాటు.

కేసుల దర్యాప్తు ముద్దాయిల అరెస్టులలో అశ్రద్ధ వహించరాదు.

## మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై మరియు తరచుగా భౌతికదారులకు పాల్పడే వారిపై అవసరమైతే షీట్స్ ఓపెన్ చేయండి.- జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్

క్రైమ్ న్యూస్ నంద్యాల ,(కింగ్ )

నంద్యాల జిల్లాలోని డోన్ సబ్ డివిజన్‌కు సంబంధించిన నేర సమీక్ష సమావేశాన్నిజిల్లా పోలీసు కార్యాలయం నందు గల కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సబ్ డివిజన్ పరిధిలోని శాంతిభద్రతలు, కేసుల పురోగతి మరియు నేరాల నియంత్రణపై ఉన్నతాధికారుతో క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి పలు కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారు.



ఈ సమావేశం నందు పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి వివరాలు మరియు పురోగతిపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి కేసుల ఫైల్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు.

సబ్ డివిజన్ పరిధిలో చట్టవ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు ఎన్ఫోర్స్మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి. తనిఖీలను ముమ్మరం చేసి, అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి. మహిళలు/చిన్నపిల్లల భద్రతకు ప్రాధాన్యతను ఇస్తూ మహిళలపై అఘాయిత్యాలకు, వేధింపులకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించకుండా వారిపై మరియు తరచుగా భౌతిక దాడులకు (గొడవలకు) పాల్పడే వారిపై నిరంతర నిఘా ఉంచాలి. అవసరమైతే అలాంటి వారిపై తక్షణమే రౌడీ షీట్స్ (=శీఙుఎ ాాష్ట్రవవ్ం) ఓపెన్ చేయాలని ఆదేశించారు. కేసుల దర్యాప్తులో మరియు ముద్దాయిలను అరెస్టు చేయడంలో ఎలాంటి అలసత్వం, అశ్రద్ధ వహించరాదు. ప్రతి కేసును పారదర్శకంగా, వేగంగా దర్యాప్తు చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలి. రహదారి ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవలసిన చర్యలు అనగా హెచ్చరిక బోర్డ్ లు,క్యాట్ ఐస్,రోడ్డు బోర్డర్ లైన్స మొదలగు వాటిని ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వీటికి అధికారులు ఆదిక ప్రాధాన్యత ఇవ్వాలని దిశ నిర్దేశం చేశారు. పోలీస్ అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, బాధ్యతాయుతమైన విధి నిర్వహణ చెయ్యాలని,నేర రహిత సమాజ స్థాపనకు అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల చట్టం కఠినంగా వ్యవహరించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు డోన్ ాాణూూ శ్రీనివాస్ సబ్ డివిజన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 7 నుంచి యోగా పోటీలు..

## - తొలిదశలో గ్రామ, వార్డు స్థాయిలో ఉత్సాహంగా ఆరంభం

## - ఔత్సాహికులు పెద్దఎత్తున పాల్గొనాలి

## - యోగాంధ్ర-2026ను విజయవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్‌టీఆర్ జిల్లా, ,(కింగ్ )

సమాజంలోని ప్రతి వర్గానికి యోగా పట్ల అవగాహన కల్పించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహించే యోగాంధ్ర–2026లో భాగంగా ఈ నెల 7 నుంచి యోగా పోటీలు జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు గ్రామ/ వార్డు స్థాయిలో యోగా ఫర్ ఆల్ – గ్రాస్‌రూట్స్ వెల్‌నెస్ ఇతివృత్తంతో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఔత్సాహికులు స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో విజేతలు మండల స్థాయికి, మండలస్థాయిలో విజేతలు జిల్లాస్థాయికి, అక్కడ విజేతలుగా నిలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు యునిటీ త్రో యోగా–బ్రిడ్జింగ్ కమ్యూనిటీస్ థీమ్‌తో మండలస్థాయిలో, ఈ నెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు యోగా అండ్ యూత్ – బిల్డింగ్ ఎ హెల్దీ ఫ్యూచర్ థీమ్‌తో జిల్లాస్థాయిలో, ఈ నెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు యోగాంధ్ర–ఆంధ్రాస్ గ్లోబల్ యోగా షోకేజ్ థీమ్‌తో రాష్ట్రస్థాయిలో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. వ్యక్తిగత కేటగిరీ, గ్రూపు కేటగిరీలో పోటీలు ఉంటాయని.. వ్యక్తిగత కేటగిరీలో ఆసనాల ప్రదర్శన, ప్రాణాయామం ప్రదర్శనలు, గ్రూపు కేటగిరీలో సింక్రనైజ్డ్ గ్రూపుయోగా ఉంటుందన్నారు. యోగా సాంగ్, యోగా క్విజ్, యోగా స్లోగన్, యోగా ఎస్సే పోటీలు కూడా ఉంటాయని వివరించారు. జూనియర్ (10–18 ఏళ్లు), యంగ్ (19–35 ఏళ్లు), సీనియర్ గ్రూప్ (35 ఏళ్లు, ఆపైన) విభాగాల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జ్ఞానాధారిత పోటీలు మినహా మిగిలిన పోటీలను పురుషులు, మహిళలకు వేర్వేరుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో విజేతలను రాష్ట్రస్థాయి కార్యక్రమంలో సత్కరించనున్నట్లు తెలిపారు. యోగాంధ్ర పోటీలకు సంబంధించిన పూర్తి వివరాలకు 84980 12833, 83413 64185 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# నిబంధనలకు విరుద్ధంగా కరెంటు బిల్లు కట్టలేదని సామాన్యుల ఇళ్ల కరెంటు కనెక్షన్లు

## కట్ చేస్తున్న అధికారులు

నంద్యాల ,(కింగ్ )

నంద్యాలలో అడిగే వారు లేరని ఇష్టం వచ్చి నట్లు ఎండాకాలం అని చూడకుండా బిల్లు కట్టలేదని కరెంటు కట్ చేస్తున్నారు. మొదటి నెల బిల్లు కట్టకుంటే , రెండవ నెల బిల్లు వచ్చిన 4 రోజులకే బిల్లు కట్టలేదని కట్ చేస్తున్నారు. నంద్యాలలో వేళల్లో , లక్షల్లో కరెంటు బిల్లులు పెండింగ్ లో వున్నాయి . వాళ్ళ కరెంటు కనెక్షన్ లు కట్ చేయకుండా 1000, 2000 వేలు బిల్లు లు వున్న సామాన్య ప్రజల ఇళ్ల కరెంటు కట్ చేస్తారా . లంచాలకు మరిగి వేలు , లక్షలు పెండింగ్ వున్న కరెంటు కనెక్షన్లు కట్ చేయకుండ సామాన్యులు లంచాలు ఇవ్వలేరని , ఎం చేసిన అడిగే వాళ్ళు ఉండరని నిబంధనలకు విరుద్దంగా కరెంటు కట్ చేస్తున్నారు. ఇంటికి కరెంటు కట్ చేయాలంటే ముందుగా నోటీసులు ఇవ్వాలి . మొదటి బిల్లు కట్టలేదు , సెకండ్ బిల్ లో డేట్ వచ్చింది జూన్ 18 న ఎఅంఎఎశీఅఅవష్ అని 6 వ తేదీన వచ్చి ఇంట్లో మనుషులు వున్నా చెప్పా పెట్టకుండా కరెంటు కట్ చేసి పోతారా.

సామాన్య ప్రజలంటే అంత చులకన. మీకు దమ్ముంటే నంద్యాలలో నెలలుగా పెండింగ్ వున్నా వేల , లక్షల రూపాయల కరెంటు బిల్లులు వసూలు చేయండి . వారి దగ్గర లంచాలు తీసుకుంటూ వారిని వదిలేసి సామాన్యుల మీద మీ ప్రతాపం చూపిస్తారా . నెలలుగా నంద్యాలలో పెండింగ్ వున్నా కరెంటు బిల్లుల వివరాలు బయటపెట్టి వసులు చేయాలి . నిబంధనలకు విరుధంగా పని చేస్తున్న కరెంటు అధికారులపై చర్యలు తీసుకోవాలి. ఇక మీ ఆగడాలు చూస్తూ సహించేది లేదు. పెండింగ్ లో వున్నా కరెంటు బిల్లులు వెంటనే వాసులు చేయాలి , లేకపోతే వారి కనెక్షన్లు కట్ చేయాలి . లేకపోతె నంద్యాలలో ఎవరెవరు యెంత కరెంటు బిల్లు లు పెండింగ్ లో ఉన్నాయో మేమె బయటపెడతాం.

# స్వచ్ఛ నంద్యాల కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**"ఆపరేషన్ క్లీన్ స్వీప్" ద్వారా పట్టణ పరిశుభ్రతకు ప్రత్యేక కార్యాచరణ**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**






నంద్యాల ,(కింగ్ )

నంద్యాల పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా, ప్రజలకు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని సాయిబాబా నగర్ (గవర్నమెంట్ హాస్పిటల్ లైన్) ప్రాంతంలో నిర్వహిస్తున్న "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలో ఎక్కడెక్కడ చెత్త కుప్పలు పేరుకుపోయాయో గుర్తించి వాటిని పూర్తిస్థాయిలో తొలగించడం, పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. పరిశుభ్రతను కేవలం ప్రభుత్వ బాధ్యతగా కాకుండా ప్రజల భాగస్వామ్యంతో సాధించాల్సిన సామూహిక కర్తవ్యంగా భావించాలని సూచించారు. పట్టణ పరిధిలో రోజువారీగా అధిక మొత్తంలో వ్యర్థాలను ఉత్పత్తి చేసే ఆసుపత్రులు, హోటళ్లు, కమర్షియల్ కాంప్లెక్స్లు, అపార్ట్మెంట్లు మరియు గేటెడ్ కమ్యూనిటీల వంటి బల్క్ వేస్ట్ జనరేటర్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ వివరించారు. ఇటువంటి సంస్థలు తప్పనిసరిగా తడి చెత్త, పొడి చెత్తలను విడివిడిగా సేకరించి శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని సూచించారు. తడి చెత్తను స్థానికంగా కంపోస్టింగ్ చేయడం ద్వారా సేంద్రియ ఎరువుగా మార్చుకోవచ్చని, అలా చేయలేని పరిస్థితుల్లో మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన బయోడైజెస్టర్ యూనిట్లకు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు సంబంధిత సంస్థలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన మార్గదర్శకాలు అందిస్తున్నామని చెప్పారు. "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం ఒక ప్రత్యేక థీమ్ను ఎంపిక చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ వారం "బల్క్ వేస్ట్ జనరేటర్లకు అవగాహన కల్పించడం" అనే అంశాన్ని ప్రధాన థీమ్గా తీసుకున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తోందని పేర్కొంటూ, దాని వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్కు ప్రత్యామ్నాయంగా బయోడిగ్రేడబుల్ సంచులు, మొక్కజొన్న ఆధారిత పర్యావరణహిత కవర్లు మరియు ఇతర ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. ఈ విషయమై సంబంధిత సంస్థలకు అడ్వైజరీ నోట్లు కూడా జారీ చేసినట్లు తెలిపారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, అందమైన నంద్యాల నిర్మాణానికి ప్రజలందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లో వేయాలని, ఇంటి వద్దనే తడి-పొడి చెత్తను వేరు చేయాలని కలెక్టర్ సూచించారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

## అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

### నిర్లక్ష్యం, తప్పుడు నమోదులపై కఠిన చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ,(కింగ్ )

జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకతతో, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులు, బూత్ స్థాయి అధికారులను (బీఎల్ఓలు) ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో ఆళ్లగడ్డ నియోజకవర్గానికి చెందిన బీఎల్ఓలు, సూపర్వైజర్లు, ఈఆర్వోలు, ఏఈఆర్వోల కోసం నిర్వహించిన "ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం" శిక్షణలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ఓటర్ల నమోదు ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల భర్తీ, క్షేత్రస్థాయి ధృవీకరణ విధానాలపై బీఎల్ఓలకు సమగ్రంగా, పూర్తిస్థాయిలో శిక్షణ అందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు అనర్హుల పేర్లు జాబితాలో చేరకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

ఎన్యుమరేషన్ ఫారమ్ల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేదు

ఎన్యుమరేషన్ ఫారమ్లు ముందస్తుగా ముద్రించబడి ఉంటాయని, ఖాళీగా ఉన్న వివరాలను మాత్రమే పూరించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఫారమ్పై సంబంధిత ఓటరు లేదా ఇంటి పెద్దల సంతకం తప్పనిసరిగా తీసుకోవాలని, అనంతరం వాటిని డిజిటలైజ్ చేసి డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో నమోదు చేయాలని పేర్కొన్నారు.

ఫారమ్ తిరిగి రాకపోతే కారణాలు స్పష్టంగా నమోదు చేయాలి

ఎన్యుమరేషన్ ఫారమ్లు తిరిగి రాని సందర్భాల్లో కేవలం నాలుగు కారణాలైన ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్, డూప్లికేట్ అనే వివరాలను మాత్రమే నమోదు చేయాలని సూచించారు. ఈ వివరాల ఆధారంగా బూత్ వారీగా ప్రత్యేక జాబితాలు తయారు చేసి ప్రజల అభ్యంతరాల కోసం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

బీఎల్ఏలు సమర్పించే ఫారమ్లపై ప్రత్యేక పరిశీలన

బూత్ లెవల్ ఏజెంట్లు (దీూాలు) రోజుకు గరిష్టంగా 50 ఎన్యుమరేషన్ ఫారమ్లు మాత్రమే సమర్పించగలరని తెలిపారు. వారు అందించే ప్రతి ఫారమ్ను క్షుణ్ణంగా పరిశీలించి సంతకాల ప్రామాణికతను నిర్ధారించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని పేర్కొన్నారు.

డ్రాఫ్ట్ నుంచి ఫైనల్ రోల్ వరకు కార్యాచరణ షెడ్యూల్ ఖరారు

జూన్ 15 నుంచి జూలై 14 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరిస్తారని తెలిపారు. జూలై 21న డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురించబడుతుందని, అనంతరం క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ, పరిశీలన పూర్తి చేసి సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా విడుదల చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.




మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లాలో మొత్తం 14 లక్షల మంది ఓటర్లలో ఇప్పటికే 10 లక్షల మందికి పైగా మ్యాపింగ్ పూర్తైందని, మిగిలిన వారందరి మ్యాపింగ్ను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మ్యాపింగ్ సక్రమంగా జరగకపోతే ఓటర్ల పేర్లు డ్రాఫ్ట్ జాబితాలో కనిపించకపోవడంతో అనవసర సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు.

అవసరమైన సందర్భాల్లోనే డిక్లరేషన్ ఫారమ్ల వినియోగం

ఇప్పటి వరకు మ్యాపింగ్ కాని అర్హుల కోసం మాత్రమే అనెక్సర్-4 డిక్లరేషన్ ఫారమ్ను వినియోగించాలని సూచించారు. వయస్సు, జనన తేదీ ఆధారంగా అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పరిశీలించాలని తెలిపారు.

ఆధార్ గుర్తింపు పత్రం మాత్రమే

ఆధార్ కార్డు కేవలం గుర్తింపు పత్రంగా మాత్రమే పరిగణించబడుతుందని, అది జనన తేదీ లేదా నివాసానికి పూర్తి ఆధార పత్రం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం సూచించిన ఇతర చెల్లుబాటు అయ్యే పత్రాలను కూడా అవసరానికి అనుగుణంగా పరిశీలించాలని సూచించారు.

రికార్డుల నిర్వహణలో సంపూర్ణ పారదర్శకత పాటించాలి

ఎవరికి ఫారమ్లు పంపిణీ చేశామనే వివరాలను ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేయాలని తెలిపారు. ఫారమ్లు తిరిగి రాని ఓటర్ల జాబితాలను పంచాయతీ, మున్సిపల్, తహసీల్దార్, ఈఆర్ఓ మరియు కలెక్టర్ కార్యాలయాల నోటీస్ బోర్డులపై ప్రదర్శించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

రాజకీయ ఒత్తిళ్లకు లొంగవద్దు

ఎన్నికల ప్రక్రియలో రాజకీయ ఒత్తిళ్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ లొంగవద్దని సిబ్బందికి సూచించారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే వెంటనే ఏఈఆర్ఓ లేదా జిల్లా అధికారులకు సమాచారం అందించాలని, ఫీల్డ్ స్థాయిలో సిబ్బందికి పూర్తి రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

తప్పుడు నమోదులు, నిర్లక్ష్యంపై కఠిన చర్యలు

ఓటర్ల నమోదు ప్రక్రియలో తప్పుడు వివరాలు నమోదు చేసినా, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించినా చట్టపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రజాప్రాతినిధ్య చట్టం -1950లోని సెక్షన్ 31, 32 ప్రకారం జైలు శిక్షలు, జరిమానాలు విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

జూన్ 14 నాటికి వంద శాతం లక్ష్యం సాధించాలి

ప్రత్యేక సర్వే, మ్యాపింగ్, ఫారమ్ల డిజిటలైజేషన్ తదితర పనులను జూన్ 14లోపు వంద శాతం పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని కలెక్టర్హా సంబంధిత అధికారులను ఆదేశించారు.

అనంతరం భారత ఎన్నికల సంఘం సరఫరా చేసిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ా×=) కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు)కు గొడుగు, క్యాప్ తదితర వస్తువులతో కూడిన ప్రత్యేక కిట్లను కలెక్టర్ పంపిణీ చేశారు. క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వేలు, ఎన్నికల విధుల నిర్వహణ సమయంలో ఎండ, వర్షాల నుంచి రక్షణ కల్పించడంతో పాటు విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ కిట్లు ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, నంద్యాల ఆర్డీఓ మరియు ఈఆర్ఓ విశ్వనాథ్, ఆరు మండలాల తాసిల్దారులు, అన్ని పోలింగ్ స్టేషన్ల బిఎల్ఓలు, పాల్గొన్నారు.

"This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151."